## ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

తేది: 17.04.2026 సమయం:19.05 గంటలు

## ముఖ్యాంశాలు

1. డీలిమిటేషన్ కి సంబంధించిన 131 వ సవరణ బిల్లుపై లోక్ సభలో జరిగిన చర్చకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రస్తుతం జవాబు ఇస్తున్నారు. Delimitation వల్ల sc ST వర్గాలకు సీట్ల సంఖ్య పెరుగుతుందని అమిత్ షా సభలో తెలిపారు.
2. నామినేటెడ్ సభ్యుడు హరి వంశ్ వరుసగా మూడవసారి రాజ్యసభ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
3. పశ్చిమాసియా ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి 2361 మంది భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తిరిగి తెచ్చినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
4. IPL Cricketలో Gujarat Titans - Kolkata Knight Riders మధ్య మ్యాచ్ ఇంకొద్దిసేపట్లో అహేమెదబాద్ లో ప్రారంభమవుతుంది.

**ADD-REV EVE LS WOMEN'S RESERVATION:**

delimitation కి సంబంధించిన 131 వ సవరణ బిల్లుపై లోక్ సభలో జరిగిన చర్చకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రస్తుతం జవాబు ఇస్తున్నారు. రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని, దీనివల్ల ప్రతి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య హేతుబద్ధీకరించబడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. లోక్‌సభలో రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు  కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లుపై చర్చ కొనసాగుతోంది. పునర్విభజన ప్రక్రియ ద్వారా షెడ్యూల్డ్ కులాలు (SC)  షెడ్యూల్డ్ తెగల (ST) సీట్ల సంఖ్య పెరుగుతుందని, ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్న వారు వాస్తవానికి ఎస్సీ, ఎస్టీ సీట్ల పెరుగుదలను వ్యతిరేకిస్తున్నట్లేనని ఆయన అన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే జరిగేలా చూడటమే ఈ బిల్లుల ప్రధాన ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు. తాజా జనాభా గణన ఆధారంగా చేపట్టే పునర్విభజన ద్వారా లోక్‌సభ  శాసనసభలలో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లను అమలు చేయడం ఈ బిల్లుల లక్ష్యం. 2023లో 'నారీ శక్తి వందన్ అధినియం'గా పిలువబడే రాజ్యాంగ (106వ సవరణ) చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం కింద లోక్‌సభ  రాష్ట్ర శాసనసభలలో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించారు. ప్రతిపక్ష కూటమిపై విమర్శలు గుప్పిస్తూ, మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణను ఎవరూ నేరుగా వ్యతిరేకించలేదు కానీ, ప్రతిపక్ష సభ్యులందరూ మహిళా రిజర్వేషన్లను స్పష్టంగా వ్యతిరేకిస్తున్నారని హోంమంత్రి అన్నారు. 1971లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను పరిమితం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, ఇప్పుడు కూడా ఆ పార్టీయే దీనిని వ్యతిరేకిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ చర్చలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 'నారీ శక్తి వందన్ అధినియం' అనేది మహిళా రిజర్వేషన్ బిల్లు కాదని, మహిళా సాధికారతతో దీనికి ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ చర్య ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చడమే

లక్ష్యంగా పెట్టుకుందని, ఇది దళితులు  ఓబీసీలకు దక్కాల్సిన సరైన ప్రాతినిధ్యాన్ని దూరం చేసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై, ముఖ్యంగా ఆయన ఉపయోగించిన 'మెజీషియన్' (మాంత్రికుడు) పోలికపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్టంలోని నిబంధనలపై దృష్టి సారించాలని ఆయనను కోరారు. సభలో రాహుల్ గాంధీ చేసిన ప్రసంగానికి స్పందిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన విమర్శలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడమే కాకుండా, ఆయన ప్రసంగం నుండి అటువంటి వ్యాఖ్యలను తొలగించాలని కోరారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను పార్లమెంటరీ విరుద్ధమైనవిగా పేర్కొంటూ ఖండించారు. నిబంధనల ప్రకారం బిల్లుపై మాట్లాడాలని రిజిజు సూచించారు. 33 శాతం రిజర్వేషన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్న కోట్ల మంది మహిళల ఆశలను, అంచనాలను ప్రతిపక్ష ఎంపీలు తమ ప్రయత్నాల ద్వారా దెబ్బతీస్తున్నారని అన్నపూర్ణా దేవి ఆరోపించారు. ఈ చర్చలో పాల్గొన్న కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్లను ఒక సహాయంగా చూడకూడదని, సమాజానికి వారు అందిస్తున్న సహకారానికి అది ఒక సరైన గుర్తింపు అని అన్నారు. ఈ చర్చలో బీజేపీ ఎంపీ హేమమాలిని, వైఎస్సార్సీపీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన డింపుల్ యాదవ్ మొదలైన వారు పాల్గొన్నారు

NSD

**EVE RS-HARIVANSH:**

నామినేటెడ్ సభ్యుడు హరివంశ్ వరుసగా మూడవసారి రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా

ఎన్నికయ్యారు. ఈ పదవికి ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం విశేషం. రాజ్యసభ సభా పక్ష నేత జేపీ నడ్డా, ఎగువ సభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ పేరును ప్రతిపాదిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నెల 9వ తేదీన హరివంశ్ పదవీ కాలం ముగియడంతో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పదవి ఖాళీ అయింది. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హరివంశ్ ను సభకు నామినేట్ చేశారు. మూడవసారి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత సభలో ప్రసంగించిన హరివంశ్, భేదాభిప్రాయాలు ఆరోగ్యకరమైన చర్చలు ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని అన్నారు. అంతకుముందు సభలో మాట్లాడిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మూడవసారి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన హరివంశ్ ను అభినందించారు. హరివంశ్ కు ఉన్న అపార అనుభవాన్ని సభ ఈనాడు గుర్తించిందని మోదీ అన్నారు.

BYTE

NSD

**NSA సమావేశం:**

జాతీయ భద్రతా సలహాదారు (NSA) అజిత్ దోవల్ ఈ రోజు న్యూఢిల్లీలో ఉక్రెయిన్ జాతీయ భద్రత రక్షణ మండలి కార్యదర్శి రుస్టెమ్ ఉమెరోవ్‌తో భేటీ అయ్యారు. ఇరు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించాయని కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ వివాదంపై చర్చించాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోషల్ మీడియాలో పేర్కొంది.

MEA BRIEFING: పశ్చిమ ఆసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇరాన్ నుండి 2,361 మంది భారతీయ పౌరులను సురక్షితంగా భారతదేశానికి తీసుకువచ్చినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ రోజు వెల్లడించింది. ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్.. వీరిలో 2,060 మంది ఆర్మేనియా ద్వారా, 301 మంది అజర్‌బైజాన్ ద్వారా తిరిగి వచ్చినట్లు తెలిపారు. ఇజ్రాయెల్ లెబనాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణను భారత్ స్వాగతిస్తోందని అధికార

ప్రతినిధి పేర్కొన్నారు. శాంతి దిశగా వేసే ప్రతి అడుగును న్యూఢిల్లీ ఆహ్వానిస్తుందని ఆయన అన్నారు. యునైటెడ్ నేషన్స్ 33వ వాతావరణ మార్పుల సదస్సు నుండి భారత్ తప్పుకున్నట్లు అధికార ప్రతినిధి ధృవీకరించారు. ఇందుకు సంబంధించి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, అయితే వాతావరణ మార్పుల విషయంలో తన కట్టుబాట్లను నెరవేర్చడానికి భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు.

NSD

EVE. ISRAEL-LEBANON CEASEFIRE:

ఇజ్రాయెల్  లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం నేటి నుండి అమలులోకి వచ్చింది. అయితే, పేలని మందుగుండు సామాగ్రి వల్ల పొంచి ఉన్న ముప్పులు అడపాదడపా ఇజ్రాయెల్ దాడులతో సహా కొనసాగుతున్న ఉల్లంఘనల పట్ల లెబనాన్ సైన్యం హెచ్చరించింది. దక్షిణ లెబనాన్ భూభాగంలో సుమారు 10 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న బఫర్ జోన్‌తో సహా తమ ప్రస్తుత స్థానాలన్నింటినీ ఇజ్రాయెల్ దళాలు తమ ఆధీనంలోనే ఉంచుకుంటాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తెలిపారు.

NSD

IPL అప్‌డేట్:

ఐపీఎల్ క్రికెట్‌లో ఈ సాయంత్రం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు, నిన్న రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

NSD